MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC · hmda Growing Global · TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Happy 75th Independence Day

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

గురువారం 13-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






# వామ్మో రామన్నపేట 'సర్కారు' దవాఖానా...?



- కథనం వచ్చినా కదలని అధికార యంత్రాంగం!
- పత్రికల్లో వస్తే ఏంటి సార్.. నేను చూసకుంట అని సిబ్బంది సలపాలట..?
- ప్రజల బాధలు కనబడతలేవా..? గర్భిణీల రోదన వినబడతలేదా..?
- ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు వెనకడుగు ఎందుకు?
- వారం రోజులు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!
- నిరుపేదలకు న్యాయం చేసేది ఎవరు?..




## ప్రశ్నార్థకంగా మారిన రామన్నపేట ఆసుపత్రి పరిస్థితి!


పాతబడిన బెడ్లు


మురికి మరుగుదొడ్లు


పట్టి పట్టమన్న స్ట్రెచర్లు


అస్తవ్యస్తంగా రికార్డులు


సదుపాయాలు లేని వెయిటింగ్ హాల్


తాగునీటి వసతి దయనం


సదుపాయాల కల్పనకు నిర్లక్ష్యం


వైద్యుల కొరత

# ప్రచురణ నిమిత్తం

చండూరు, క్రైమ్ మిర్రర్: 15 ఆగస్టు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చండూర్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.చండూరు పట్టణానికి చెందిన పాంపాటీ పెద్ద హనుమంతు మాణిక్యమ్మల స్మారకార్థం ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. పాంపాటి భాస్కర్, శ్రవణ్ కుమారులు రిబ్బన్ కత్తిరించి, విద్యార్థులను ఉత్సాహపరుస్తూ పాంపాటి కుటుంబ సభ్యుల తరపున ఆటలను ప్రారంభించారు.పాంపాటి కుటుంబ సభ్యులు పాంపాటి బాలాజీ, మధుసూదన్, యాదగిరి, భాస్కర్, విద్యాసాగర్, మంచి కంటి చంద్రకళ గార్లపాటి సూర్య కళ లు పారశాల కు సుమారు 15 వేల రూపాయల విలువ చేసే బహుమతులను ప్రకటించారు. చండూరు పట్టణానికి చెందిన సముద్రాల కృష్ణయ్య పద్మ దంపతులు 5000 రూపాయలు ప్రకటించారు. పాంపాటి కుటుంబ సభ్యులు 2003 నుండి క్రమం తప్పకుండా స్వాతంత్ర దినోత్సవం నాడు విద్యార్థులకు బహుమతులు అందిస్తూ వస్తున్నారు. ఈసారి 15 వేల రూపాయలు బహుమతులను అందించనున్నట్లు ప్రకటించారు... ఈ సందర్భంగా వారికి చండూరు ఉన్నత పారశాల మనబడి మన చేయూత కార్యక్రమ నిర్వాహక ఉపాధ్యాయ బృందం,ప్రధానోపాధ్యాయులు ఏ. కోటీశ్వర్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం నాడు పారశాలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించిన దాతలను సన్మానించనున్నట్లు ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు

# లీడర్ బాటలో క్యాడర్..!

- ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఫోకస్
- మార్నింగ్ వాక్ కాదు.. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నిఘా.
- ప్రజల చెంతకు కాంగ్రెస్ క్యాడర్..! సంక్షేమ పథకాలపై ఆరా
- ప్రజల సమస్యలే ఎజెండా..! గుండాలలో కాంగ్రెస్ క్యాడర్ దూకుడు



# లీడర్ బాటలో క్యాడర్..! ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఫోకస్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మమేకమైన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా..? అని ఆరా తీశారు. అర్హత ఉన్నా పథకాలు అందని వారెవరైనా ఉన్నారా..? పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి..? అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

**ప్రజల మధ్యకే కాంగ్రెస్ క్యాడర్..**

ప్రజల సమస్యలు తెలుసుకోవడం.. అర్హులను గుర్తించడం.. సంక్షేమ ఫలాలు అందించడం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి.

**మార్నింగ్ వాక్‌కు రాజకీయ ప్రాధాన్యత..**

సాధారణ మార్నింగ్ వాక్‌కు భిన్నంగా ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా నిలిచింది. నాయకుడు ప్రజల మధ్యకు వెళ్తే.. క్యాడర్ సైతం ప్రజల వెంటే నడవాలనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొడిచేటి వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా గ్రామ సర్పంచ్ కొడపర్తి భాస్కర్ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్ మైస రమేష్ కొల్లిపాక శ్రీను యండి అబ్బాస్ ఆవుల శీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదమే



**హెల్మెట్.. సీట్‌బెల్ట్ తప్పనిసరి**

**మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపొద్దు: ఎస్ఐ వి. సైదులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గుండాల ఎస్ఐ వి. సైదులు సూచించారు. గుండాల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన రోడ్ సేఫ్టీ--ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమంలో వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో సీట్‌బెల్ట్ ఉపయోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని ఎస్ఐ పేర్కొన్నారు. రహదారిపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ వి. సైదులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

# వామ్మో రామన్నపేట 'సర్కారు' దవాఖాననా...?

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులు ఎదుర్కొంటున్న తీవ్ర నరకయాతనపై పత్రికల్లో కథనాలు వచ్చి, వారం రోజులు గడుస్తున్నా జిల్లా అధికార యంత్రాంగంలో చలనం రాకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న అన్యాయాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై కథనాలు వెలువడినా ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ దవాఖానకు వస్తే నాణ్యమైన వైద్యం అందుతుందని నమ్మి వచ్చే నిరుపేద గర్భిణులకు ఇక్కడ అవమానాలే ఎదురవుతున్నాయి. వారం రోజుల క్రితం అర్ధరాత్రి వేళ అత్యవసర పరిస్థితిలో ఐదారుగురు గర్భిణులు వస్తే, సిబ్బంది కనీస మానవత్వం లేకుండా దుర్భాషలాడి బయటకు నెట్టేసిన ఘటనపై కథనాలు వచ్చినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. గర్భిణులు పడుతున్న వేదన, రోదనలు అధికారుల కంటికి కనబడటం లేదా అని మండిపడుతున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మెరుగైన వైద్యం అందించాల్సి ఉండగా, రామన్నపేట ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. గైనకాలజిస్ట్ లేకపోవడం, స్కానింగ్ సిబ్బంది బదిలీ కావడంతో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రతిదానికీ వంకలు, సాకులు చెప్తూ 'నల్గొండకు పొండి' అని ఉచిత సలహాలు ఇవ్వడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా వైద్యాధికారులు డిఎంహెచ్ఓ, ఉన్నతాధికారులు వారం రోజులు గడుస్తున్నా ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. పత్రికా కథనాలకు కూడా స్పందించకపోతే సామాన్య ప్రజలకు న్యాయం జరిగేది ఎక్కడని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అత్యవసర సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి వస్తే కనీస ప్రాథమిక చికిత్స కూడా అందక రోగుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి. ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ తక్షణమే కల్పించుకుని రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, పూర్తిస్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ఏ.ఐ.జీ. హాస్పిటల్స్‌లో ఐ ఆధారిత శస్త్రచికిత్స సాంకేతికత ప్రారంభం.....

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ఏ. ఐ. జీ హాస్పిటల్స్‌లో పాలిఫోనిక్ సర్జరీ అనే ఏఐ ఆధారిత శస్త్రచికిత్స సాంకేతికతను ప్రవేశపెట్టారు. వైద్య బృందాల మధ్య సమన్వయం, శిక్షణ మరియు వేగవంతమైన అభ్యాసాన్ని మెరుగుపరచడంతో పాటు, రోగులకు మరింత కచ్చితమైన మరియు స్థిరమైన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. డిజిటల్ ఇంటెలిజెన్స్, ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ మరియు సహకార అభ్యాసాన్ని శస్త్రచికిత్సా విభాగాల్లోకి తీసుకురావడానికి ఏ ఐ జీ హాస్పిటల్స్ ఈ చర్య తీసుకుంది. పాల్గొనే వైద్య సిబ్బంది అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ శస్త్రచికిత్సా అప్లికేషన్లను మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. శిక్షణ, వేగవంతమైన అభ్యాసం మెరుగుపడటంతో పాటు రోగులకు మరింత కచ్చితమైన, స్థిరమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సాంకేతికత ద్వారా డిజిటల్ ఇంటెలిజెన్స్, ఏఐ ఆధారిత ఆరోగ్య సంరక్షణ, సహకార అభ్యాసాన్ని శస్త్రచికిత్సా విభాగాల్లోకి తీసుకురావాలని ఏఐజీ హాస్పిటల్స్ లక్ష్యంగా పెట్టుకుంది. పాల్గొనే వైద్య సిబ్బంది అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ శస్త్రచికిత్సా అప్లికేషన్లను మరింత అభివృద్ధి చేయనున్నారు.

# తాకట్టు తులం బంగారం పై 92000 రూ.ల రుణం




**ఆత్మకూరు(ఎం), ఆగస్టు12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మండల పరిసర ప్రాంత ప్రజలకు శుభ వార్త ఆత్మకూరు ఎం మండల కేంద్రం ప్రధాన రహదారి శ్రీ రేణుకా ఎల్లమ్మ ట్రేడర్స్ సిమెంట్ స్టీల్ నోముల వెంకట్ రెడ్డి షాప్ పైన గత ఏడాది ప్రారంభం అయిన ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో స్పాట్ లో తులం బంగారం తాకట్టు పై "బుల్లెట్ ఎక్స్ ప్రెస్ రుణం" (2 లక్షల 50 వేల పైన) కింద 92000 రూ , సాధారణ రుణం (2 లక్షల 50 వేలు లోపు) కింద 90,000 రూ.లు( ఏడాది లోపు వడ్డీ చెల్లించుకొని రెన్యువల్ చేసుకోవచ్చు )ఇవ్వబడును త్వరపడండి.

**(గమనిక: నిబంధనలు వర్తించును)**

విలువైన పత్రాలకు, డబ్బులు బంగారు వెండి నగలు దాచుకునేందుకు లాకర్ సౌకర్యం కలదు. "అకౌంట్ ఖాతా తీసేందుకు": లేటెస్ట్ ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్,పాన్ కార్డ్ జిరాక్స్,2 పాస్ ఫోటోలు. ఈ సమాచారం ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం,,ఉరి వేసుకొని బాలింత మృతి

**విషాదంలో కుటుంబసభ్యులు**

**మమత ఆత్మహత్యపై దర్యాప్తు వేగవంతం**

**ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే జరిగిందటున్న బంధువులు**






**నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నల్లగొండ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం విషాదం చోటుచేసుకుంది..ఆస్పత్రి ప్రాంగణంలో తెల్లవారుజామున చోటుచేసుకున్న బాలింత ఆత్మహత్య ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన మమత (27) ప్రసవం నిమిత్తం ఎనిమిది రోజుల క్రితం నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ ఆమె ఆరోగ్యకరమైన మగబిడ్డకు జన్మనిచ్చారు. అయితే బుధవారం తెల్లవారుజామున వార్డు నుంచి బయటకు వచ్చిన మమత, ఆసుపత్రిలోని పోస్టుమార్టం గది సమీపంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు గమనించి ఆసుపత్రి సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రసవం జరిగిన కొద్ది రోజులకే మమత ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలపై పోలీసులు భిన్న కోణాల్లో ఆరా తీస్తున్నారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని నమోదు చేయడంతో పాటు ఆసుపత్రిలో జరిగిన పరిణామాలపై విచారణ జరుపుతున్నారు.పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడి కానున్నాయి.

# సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ 3వ, 22వ వార్డుల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన అభివృద్ధి పనుల్లో భాగంగా 3వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 22వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందిస్తున్న సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కేతావత్ రాము, ఎజాస్, మక్బుల్, నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్‌ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** హెచ్‌ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడంలో ప్రజల్లో అవగాహన అత్యంత కీలకమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు. హెచ్‌ఐవీపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరికీ స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ముమ్మర ఐ సి ఈ ప్రచార కార్యక్రమం--2026లో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్‌లో హెచ్‌ఐవీ/ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... హెచ్‌ఐవీపై భయపడాల్సిన అవసరం లేదు. సరైన అవగాహనతో దానిని నివారించవచ్చు అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. హెచ్‌ఐవీ వ్యాప్తికి సంబంధించిన వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌పై సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇతర మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా వైద్య నిపుణులు, ఆరోగ్యశాఖ అందించే విశ్వసనీయ సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని కోరారు. హెచ్‌ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష, అవమానం, నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. హెచ్‌ఐవీ సోకిన వ్యక్తులను దూరంగా ఉంచడం లేదా వారిని సామాజికంగా వెలివేయడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి అవసరమైన వైద్య సేవలు, మానసిక ధైర్యం, కుటుంబ మరియు సామాజిక మద్దతు అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్‌ఐవీ నివారణపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం కాకుండా నిరంతరంగా అవగాహన కల్పించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన మార్పు తీసుకురావాలని అన్నారు. "బి పాజిటివ్ టు ప్రివెంట్ హెచ్‌ఐవి పాజిటివ్" అనే నినాదంతో చేపడుతున్న ఈ ప్రచార కార్యక్రమం ద్వారా హెచ్‌ఐవీ నివారణ, ముందస్తు పరీక్షలు, వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్, విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.






# అనుమతి లేని ఫిజియోథెరపీ క్లినిక్‌లపై చర్యలు తప్పవు: డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్

**మంచిర్యాల, ఆగస్టు 12 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఫిజియోథెరపీ క్లినిక్‌లు తక్షణమే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర వైద్య కౌన్సిల్ సంచాలకులు డాక్టర్ ఎక్కిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఫిజియోథెరపిస్టులు డీఎంహెచ్‌ఓను కలసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్‌లు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అన్ని ఫిజియోథెరపీ క్లినిక్‌లను తనిఖీ చేసి తగు చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపిస్టులు సురేందర్, అజయ్, శ్యాంసుందర్, తేజస్విని, ఓదెలు, అనిల్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం ఇక క్యూలు వద్దు.. ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌లో బుక్ చేసుకోండి!

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రైతులకు ఎరువుల పంపిణీని మరింత సులభతరం, పారదర్శకంగా చేసేందుకు వ్యవసాయ శాఖ కీలక మార్పులు చేపట్టింది. ఆగస్టు 13, 2026 నుంచి అన్ని రకాల ఎరువుల బుకింగ్, విక్రయాలు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహించనున్నారు. ఈ కొత్త విధానంపై కల్వకుర్తి రైతువేదికలో వ్యవసాయ శాఖ లైసెన్సుదారులైన ఎరువుల డీలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రస్తుతం అమల్లో ఉన్న యూరియా యాప్ సేవలు నిలిపి వేశామని చెప్పారు. ఆగస్టు 13 నుంచి రైతులు కొత్తగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌లో తమకు అవసరమైన ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవాలని చెప్పారు. బుకింగ్ అనంతరం లభించే క్యూఆర్ కోడ్‌ను డీలర్‌కు చూపించాలని, డీలర్ పి ఓ ఎస్ యంత్రంలో కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే రైతులకు ఎరువులు అందజేస్తారని పేర్కొన్నారు. రైతులకు యాప్‌లో బుకింగ్ చేసుకునే సమయంలో సహాయం అందించేందుకు ప్రతి ఎరువుల డీలర్ ఒక వాలంటీర్‌ను నియమించుకోవాలని అధికారులు సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 13,060 టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ముందుగానే యాప్‌లో ఎరువులు బుక్ చేసుకుని పొందాలని అధికారులు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏడిఏ మంజుల, ఎంఏఓ సురేష్, ఏఈఓలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ధరల పెరుగుదలను అరికట్టలేని ప్రధాని రాజీనామా చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల్ నరసింహా



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజల కోసం... ప్రజలతో కలిసి... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ ప్రచార యాత్ర లో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార ప్రచార యాత్రను బుధవారం చారకొండ మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు-కూలీల సమస్యలు, విద్యా - వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు, ఎన్నికల్లో ధన ప్రభావాన్ని ప్రలోభాలను అరికట్టి స్వచ్ఛమైన ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చులను ప్రభుత్వమే భరించాలని అన్నార. ప్రస్తుతం ఉన్న ప్రచార విధానాన్ని మారుస్తూ ప్రచారాన్ని కేవలం ప్రసార మాధ్యమాల ద్వారా చేయుటకు చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. దేశ పరిపాలన వ్యవస్థలో మార్పు రావాలని సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాది మంది పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు. పులిజాల పరశురాములు, ఏసాధు అశోక్, నల్ల జంగయ్య, కొండల్, చింతపల్లి అశోక్, శంకరయ్య, మద్రిపల్లి శేఖర్, జెల్ల బాలయ్య, టైగర్ సత్యం, విష్ణువర్ధన్ రెడ్డి, కుడుముల వెంకటయ్య, దేశం సైదులు,శివుడు, జోగు సైదులు, బుర్రె చిన్న అంజయ్య, అర్జునయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిలో దేశ పౌరులు, యువత కీలకపాత్ర పోషించాలి

తిరంగా ర్యాలీలో శ్రీరాములు అందెల



**బాలాపూర్ క్రైమ్ మిర్రర్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాదర్గుల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రామిడి వీరాకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో గుర్రంగూడా గ్రామంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు, యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో కదంతొక్కారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదగాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని కోరారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, భారత రాజ్యాంగ విలువలను తెలుసుకుని జాతీయతా భావంతో ముందుకు సాగాలని సూచించారు. దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడి పాత్ర దేశ ప్రగతిలో కీలకమని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాకుండా దేశం పట్ల మనకున్న గౌరవం, బాధ్యత, దేశభక్తిని వ్యక్తం చేసే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి యేల్పుల భాస్కర్ రెడ్డి,కార్యదర్శి మంజుల రాణి, మాజీ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రామిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొండా హేమంత్ రెడ్డి, తిరంగార్యాలీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, కిరణ్, సైదులు, పోచయ్య, గణేష్, మహేందర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం కోసం దేశభక్తులు ప్రాణాలిచ్చారు.. 15 ఆగస్టు వేడుకలకు సమయం ఇవ్వండి

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** బ్రిటిష్ పాలన నుంచి భారతమాతకు విముక్తి కల్పించేందుకు ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న జరిగే జెండా పండుగకు సమయం కేటాయించాలని భాజపా తెలంగాణ ఎండోమెంట్ సెల్ ధార్మిక సంస్థ రంగారెడ్డి రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. సతీష్ కుమార్ (నరేష్ కుమార్), శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు 'ఘర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా బుధవారం శంకర్‌పల్లిలోని గుడిసెవాసులను కలిసి దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న జరిగే జెండా పండుగకు హాజరై జాతీయ పతాకానికి వందనం చేయాలని కోరారు. "ఏ తల్లి నిన్ను కన్నదో.. ఆ తల్లిని కన్న భూమి గొప్పదిరా" అనే భావనను ప్రతి భారతీయుడు గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, చిన్నారులు కులమతాలకు అతీతంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. నరసింహారెడ్డి పాల్గొన్నారు.





# కల్వకుర్తి అభివృద్ధికి రూ.130 కోట్ల నిధులు కోరిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రతిపాదనలు సమర్పించారు. ఆమనగల్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో మౌలిక వసతుల అభివృద్ధికి సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం మొత్తం రూ.80 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఇందులో ఆమనగల్ మున్సిపాలిటీకి రూ.30 కోట్లు, కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ.50 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. అదేవిధంగా నియోజకవర్గంలో పేదలు, లంబాడీ కుటుంబాలు అధికంగా ఉన్న నేపథ్యంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు మరింత ప్రయోజనం చేకూరేలా అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కోరారు. గృహ అవసరం అధికంగా ఉన్న కుటుంబాలకు ఈ ఇళ్ల మంజూరు ద్వారా సొంతింటి కలను సాకారం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, గ్రామపంచాయతీలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమర్పించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మల్కాజ్‌గిరి సీపీ సుమతిని కలిసిన బీసీ సంక్షేమ సంఘం నేతలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కమిషనర్ సుమతిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ యంగలి గోపి గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కమిషనర్ సుమతికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమం, విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలు, సామాజిక అంశాలకు సంబంధించిన పలు విషయాలపై మర్యాదపూర్వకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా సెక్రటరీ సురేష్, విద్యార్థి నాయకుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల డిజిటల్ విద్య కోసం ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ముందడుగు



**గాజులగూడ పాఠశాలకు స్మార్ట్ టీవీ, కంప్యూటర్ అందజేత**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గాజులగూడ గ్రామం: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, డిజిటల్ విద్యపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ మరో ముందడుగు వేసింది. ఇందులో భాగంగా గాజులగూడ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు స్మార్ట్ టీవీ, కంప్యూటర్‌ను ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ప్రస్తుత కాలంలో విద్యా రంగంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని, పాఠ్యాంశాలను కేవలం పుస్తకాల ద్వారా కాకుండా దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా నేర్చుకునే అవకాశం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. స్మార్ట్ టీవీ, కంప్యూటర్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు, విద్యా వీడియోలు, వివిధ అంశాలపై దృశ్యరూపంలో అవగాహన కల్పించేందుకు అవకాశం ఏర్పడనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి అనుషా ప్రశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీ నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వీరేశం, ఉపాధ్యాయులు డి. విజయలక్ష్మి, సి. వీణ (ప్రీ-ప్రైమరీ), ఎన్. వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాలకు డిజిటల్ విద్యా పరికరాలను అందించడం పట్ల వారు ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ నిర్వాహకులను అభినందించారు.

**గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యే లక్ష్యం**

ఈ సందర్భంగా ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ఎండీ ఏ. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నప్పటికీ, ఆధునిక విద్యా సదుపాయాలు, సాంకేతిక వనరులు అందుబాటులో లేకపోవడం వల్ల వారు కొన్ని అవకాశాలను కోల్పోతున్నారని అన్నారు. గ్రామీణ విద్యార్థులకు పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో తమ సంస్థ పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థులకు చిన్న వయసు నుంచే కంప్యూటర్, డిజిటల్ విద్యపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కూడా సులభంగా అందిపుచ్చుకోగలరని పేర్కొన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని దయాకర్ రెడ్డి సూచించారు. విద్యార్థులు, యువత, మహిళలకు నైపుణ్య శిక్షణ ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ద్వారా విద్యార్థులు, యువత, మహిళలకు ఉపయోగపడే పలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ప్రధాన శిక్షణ కార్యక్రమాలు:**

- ఉచిత కంప్యూటర్ శిక్షణ
- టైలరింగ్ శిక్షణ,- డిప్లొమా నర్సింగ్ శిక్షణ
- కంప్యూటర్ మరియు డిజిటల్ నైపుణ్యాల శిక్షణ
- వృత్తి ఆధారిత నైపుణ్య శిక్షణ

యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారు స్వయం ఉపాధి పొందడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా అందిపుచ్చుకునేలా చేయడమే తమ సంస్థ లక్ష్యమని దయాకర్ రెడ్డి తెలిపారు.

**"నైపుణ్యం నేర్చుకో -- జీవితం మార్చుకో!"**

విద్యార్థులకు కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో వారు తమ కాళ్లపై తాము నిలబడేలా అవసరమైన నైపుణ్యాలను అందించడం కూడా సమాజం బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు అవసరమైన డిజిటల్ విద్యా పరికరాలను అందించేందుకు తమ వంతు సహకారం కొనసాగిస్తామని ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ఎండీ ఏ. దయాకర్ రెడ్డి తెలిపారు. ఏ.డి. రెడ్డి మల్టీ స్కిల్ హబ్ ఎండీ: ఏ. దయాకర్ రెడ్డి విద్య ౼ నైపుణ్యం ఉపాధి ౼ భవిష్యత్తు "గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం మా వంతు ప్రయత్నం.



## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ జెండా ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్


**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్ట్ 12:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ బుధవారం తన నివాసంపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, సమగ్రత, గౌరవాన్ని చాటాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జాతీయ జెండా కేవలం ఒక పతాకం మాత్రమే కాదని, కోట్లాది భారతీయుల త్యాగాలకు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటానికి, దేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్‌తో పాటు అశ్విన్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట రెడ్డి, కొత్త తిరుమల, వీరా రెడ్డి, ర్యాక శ్రీనివాస్, శంకర్రావు, ఉదయ్ జోషి, శ్రవణ్, అజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

## ప్రజయ్ నివాస్ ఫేజ్--2 పార్క్, ముత్యాలమ్మ దేవాలయ సమస్యలపై మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్ పరిశీలన



**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్ట్ 12:** కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రజయ్ నివాస్ ఫేజ్--2లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఆయన పార్కుతో పాటు శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణాన్ని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్కును రీ-మోడలింగ్ చేసి ఆధునిక సౌకర్యాలతో సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. పార్కులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు పచ్చదనం పెంచేందుకు చెట్లు, పూల మొక్కలు నాటాలని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు సేదతీరేందుకు సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పార్కును ఆదర్శంగా తీసుకుని ప్రజయ్ నివాస్ ఫేజ్--2 పార్కును కూడా అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం పవన్ కుమార్ నూతన ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణాన్ని సందర్శించారు. వర్షాల సమయంలో భారీగా వర్షపు నీరు ఆలయ ప్రాంగణంలోకి చేరడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని దేవాలయ కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలోకి వర్షపు నీరు చేరకుండా అవుట్‌ఫాల్ లైన్ ఏర్పాటు చేసి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. కాలనీవాసులు, దేవాలయ కమిటీ సభ్యులు వివరించిన సమస్యలను పరిశీలించిన పవన్ కుమార్, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఆర్టికల్చర్ సూపర్‌వైజర్ అజయ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, ప్రజయ్ నివాస్ ఫేజ్-2 కమిటీ సభ్యులు, కాలనీవాసులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ





**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్టు 12:** అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చింతల్‌కుంట, వనస్థలిపురం సమీపంలోని పల్లవి గార్డెన్ వద్ద నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా సుమారు 700 నుంచి 800 మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు భక్తి భావంతో జై శ్రీకృష్ణ నినాదాలు చేస్తూ అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ స్వయంగా పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయనతో పాటు సమితి అధికారులు, సభ్యులు, సేవా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాద వితరణను సమర్థవంతంగా నిర్వహించారు. "మానవ సేవే మాధవ సేవ"అనే మహోన్నత ఆశయంతో కృష్ణ గోపాల్ సేవా సమితి నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే అమావాస్య సందర్భంగా ఈ అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు పేర్కొన్నారు.భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని మరింత విస్తరించాలన్నదే సమితి ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# బునాదిగాని కాలువపై ప్రభుత్వానివి ఒట్టి మాటలే

**కాల్వ పూర్తి అయ్యే వరకు పోరాటం ఆపేది లేదు**

**సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 12(క్రైమ్ మిర్రర్):** గత రెండు దశాబ్దాలుగా బునాదిగాని కాలువ (ధర్మారం కాలువ) పూర్తి చేసి మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), బీబీనగర్, భువనగిరి మండలాల రైతాంగాన్ని సాగు నీరు అందించడంలో పాలకులు మోసం చేస్తూనే ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ 2005లో బీబీనగర్ మండలం మక్తఅనంతారంలో శంకుస్థాపన చేసిన బునాదిగాని కాలువ 20 సంవత్సరాలు గడిచిన పూర్తికాలేదని 98 కిలోమీటర్ల పొడవుకు కేవలం 25 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. బునాదిగాని కాలువను మక్తఅనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు ఎన్నడు పూర్తి చేస్తారని పాలకులను ప్రశ్నించారు. పేరుకే కాలువ పూర్తి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నమని చెబుతున్న పాలకులు నిధులు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. కాల్వ పూర్తిస్థాయి నిర్మాణం కోసం 750 ఎకరాల భూమిని సేకరణ చేయవలసి ఉండగా కేవలం 250 ఎకరాల భూమిని మాత్రమే సేకరించారు తెలిపారు. కాల్వపైన 100 కల్వర్టులు కట్టవలసి ఉంటే కేవలం 15 మాత్రమే పూర్తి చేశారని 2024 - 25 లో 225 కోట్ల రూపాయలు మంజూరు చేశామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎక్కడికక్కడ కాల్వ పనులు ఆగిపోయానని విమర్శించారు. దశాబ్దాలు గడుస్తున్నా కాలువ



తవ్వకానికి అవసరమైన భూసేకరణను పూర్తి చేయడంలో రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల వైఖరి ఉదాసీనంగా ఉందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బునాదిగాని కాలువ నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించాలని, భూసేకరణ వేగవంతం చేయాలని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర మరియు 31వ తేదీన మహా ధర్నా హైదరాబాదులో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

- **సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్**
- **వరంగల్ ఎక్స్ రోడ్ మరియు నాయుడుపేట జంక్షన్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తాము బి ఏసిపి తిరుపతిరెడ్డి**
- **ఏదులాపురం మున్సిపాలిటీలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఏసీపీకి వినతి పత్రం అందజేత**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఏదులాపురం మున్సిపాలిటీలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడళ్ళు అయిన వరంగల్ క్రాస్ రోడ్డు,నాయుడు పేట జంక్షన్( రామ్ లీలా ఫంక్షన్ హాల్ దగ్గర )ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ ఎదులాపురం మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్బషీరుద్దీన్ మాట్లాడుతూ ఖమ్మం నగరానికి అనుకుని ఉండటం, వరంగల్ మరియు హైదరాబాద్ నగరాలకు వెళ్ళడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో రహదారులు, కూడళ్ల వద్ద నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ లేని కూడళ్ల వద్ద వాహనాలు ఇష్టానుసారంగా రాకపోకలు సాగించడంతో ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టి, వాహనదారులు మరియు పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఏసిపి తిరుపతిరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్య గురించి పైఅధికారులు , మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కస్తాల ఆంటోనీ, ఏటుకూరి ప్రసాద్, పుల్లయ్య, కుమ్మరి కుంట్ల శ్రీను, గోవిందు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రామకృష్ణాపూర్ ఆగస్టు 12 (క్రైమ్ మిర్రర) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారుల ఇరువైపులా చెట్లు, పొదలు పెరిగి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారాయని, వాటిని తక్షణమే తొలగించాలని కోరారు.రోడ్లపై పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని పూడ్చి వేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ జల్లాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో సంచరిస్తున్న పశువులు, వీధి కుక్కలు, కోతుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పశువుల యజమానులతో మాట్లాడి నివారణ చర్యలు తీసుకోవాలని,వాటిని గోశాలలకు తరలించాలని కోరారు. వీధి దీపాలను పునరుద్ధరించడంతో పాటు జాతీయ రహదారి జంక్షన్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్‌కు మార్కింగ్స్ వేసి రవాణా సౌకర్యం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిర్యాల నారాయణ పాఠశాల ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం

**మంచిర్యాల ఆగస్టు 12 క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ లో ని శిల్పకళ వేదికలో ఆస్పైర్ సమిట్ 3.0 లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పాఠశాలల ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ స్రవంతి,ఏడి వెంకటస్వామి, విపి సంధ్యారాణి, జి స్రవంతి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. దీనికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాలల అధినేత్రి రమా ముఖ్య అతిథులుగా విచ్చేశారు.కరీంనగర్ జోన్ మంచిర్యాల పట్టణంలోని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ మూడు వేర్వేరు సెగ్మెంట్లలో పాఠశాల ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను పాఠశాల ప్రిన్సిపాల్ కి నగదు బహుమతులు,జ్ఞాపికలను అందజేసి అభినందించారని తెలిపారు.అనంతరం పదవ తరగతి తెలుగు భాషా ఫలితాలలో అత్యుత్తమ ఉత్తీర్ణతశాతం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు బానయ్య కి ఘనంగా శాలువాతో సత్కరించి, నగదు బహుమతిని అందజేసి ప్రత్యేకంగా అభినందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణ రెడ్డి, ఏజీఎం చైతన్య రావు పాల్గొన్నారు.





# వేముల వీరేశం పరామర్శ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామానికి చెందిన గురుజ నర్సింహా గౌడ్, తీరందాస్ లింగయ్య మృతిచెందడంతో ప్రభుత్వ చీఫ్ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబాలను పరామర్శించారు. మృతుల భౌతికకాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నకపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, పెద్దకపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరం రత్నరెడ్డి, మెట్టు వెంకటేశం, వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, అన్నెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ వార్షికోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్ ) 91 వ వార్షికోత్సవం మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి గోపగోని ఉదయ్ సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.1936 ఆగస్టు 12 న ఉత్తరప్రదేశ్,లక్నో లోని బెనారస్ యూనివర్సిటీ లో ఏర్పడి భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూ 90 వసంతాలు పూర్తి చేసుకుంది అని గుర్తుకు తెచ్చారు. స్వతంత్రం అనంతరం ఈ దేశంలో శాస్త్రీయ విద్యావిధానం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండి అన్ని విద్యార్థి సంఘాలను ఏకం చేసి జెఏసిలు ఏర్పాటు చేసి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం బలోపేతం చేయడం లో ఏ ఐ ఎస్ ఎఫ్ కీలకపాత్ర పోషించింది అన్నారు. నిరంతరం విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని విద్యార్థులు ఏ ఐఎస్ఎఫ్‌లో భాగస్వామ్యులై భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం, తీరుపారి వెంకటేశ్వర్లు, బి.లాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,అఖిల భారత విద్యార్థి, యువజన సంఘం నాయకులు కట్కూరి లింగస్వామి, గడ్డం ప్రవీణ్, శివార్ల నాగరాజు, సాయి విద్యార్థులు పాల్గొన్నారు.




# నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నేలకొండపల్లి టౌన్‌లో హర్ ఘర్ తిరంగా కమిటీ ఆధ్వర్యంలో ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ పిలువు మేరకు దేశభక్తి నినాదాలతో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, యువత, ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ జిల్లా ప్రభారీ హాజరై ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక. ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావాన్ని మరింత బలపరచాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకం. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి" అని అన్నారు. నేలకొండపల్లి పట్టణ వీధుల్లో సాగిన తిరంగా ర్యాలీ జాతీయ జెండాలతో ఆకట్టుకుంది. "భారత్ మాతాకీ జై", "వందే మాతరం" నినాదాలతో పట్టణం మార్మోగింది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.. తిరంగా ర్యాలీ పాలేరు అసెంబ్లీ ఇన్చార్జ్ అనంతు ఉపేందర్ గౌడ్ మండల తిరంగా ర్యాలీ కన్వీనర్ సూరేపల్లి జ్ఞాన రత్నం గుండు అజయ్ సురేష్ హనుమంతు సాగర్ మన్నె కృష్ణయ్య గోవిందు సురేష్ బాజా రామకృష్ణ దివాకర్ అనిల్ హర్ష గణేష్ లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ యోజనతో స్వయం ఉపాధికి చేయూత: శ్రీధర్ రెడ్డి

**విశ్వకర్మ యోజన లబ్ధిదారుల కుటుంబాన్ని అభినందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద వాషింగ్ మెషీన్ పొందిన నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన తంగెళ్ల ఆశాలు--రమణ కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆత్మీయంగా సంభాషించి, పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చేతివృత్తుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజనను తీసుకొచ్చారని అన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవించే కుటుంబాలకు అవసరమైన పనిముట్లు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణతో పాటు ఆర్థిక సహకారం అందించడం ద్వారా వారి వృత్తికి మరింత ప్రోత్సాహం కల్పిస్తున్నారని తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు చేతివృత్తిదారులు ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే విశ్వకర్మ యోజన లక్ష్యమని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకుని చేతివృత్తిదారులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. "చేతివృత్తికి గౌరవం.. కార్మికుడికి భరోసా.. కుటుంబానికి ఆర్థిక స్వావలంబన" అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజనను అమలు చేస్తోందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్, బీజేవైఎం జిల్లా నాయకులు అనంత ఉపేందర్, మన్నే కృష్ణారావు, సూరేపల్లి సుధాకర్, బాజా రామకృష్ణ, దివాకర్ అవధాని తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు12/క్రైమ్ మిర్రర్:** పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు ముఖ్యంగా పాఠశాలలను కుదించే ఆలోచనను విరమించు కోవాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, పి.ఆర్. సి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డి. ఏ లను విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, కెజిబివి ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలని,బి. ఎడ్ అర్హత ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు సీనియరిటి ప్రకారం ప్రైమరీ స్కూల్ హెడమాస్టర్ గా ప్రమోషన్ ఇవ్వాలని,కాంట్రాక్టు టీచర్లుగా పని చేస్తున్న డి.యస్సి 2008 ఉపాధ్యాయులకు 12 నెలల జీతం ఇవ్వాలని, ఏకికృత సర్వీస్ నిబంధనలు రూపొందించి ప్రొమోషన్స్ ఇవ్వాలని,ఉద్యోగులందరికి హెల్త్ కార్డ్స్ అందించి అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందేలా చూడాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆత్మకూరు(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ లావణ్యకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటికాల రవీందర్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు , కొణతం శ్రీనివాస్,అశోక్ రెడ్డి, దొడ్డి రవి,గడ్డమిదిశ్రీను,వెంకట నర్సయ్య, శేఖర్, శ్రీనివాస చారీ, వెంకటేశం, అనంతరెడ్డి, కృష్ణ, వెంకన్న, హచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# క్రషర్ నిర్మాణం నిలిపివేయాలని పహిల్వాన్ పురం గ్రామస్తుల ఆందోళన



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో నిర్మించ తలపెట్టిన క్రషర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రైతులు గ్రామపంచాయతీ వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న క్రషర్ నిర్మాణాన్ని గ్రామ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా సర్పంచ్ ఏకపక్షంగా తీర్మానం చేసి క్రషర్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని గ్రామ సభలో ప్రజలు క్రషర్ నిర్మాణాన్ని చేపట్టవద్దని చెప్పినా వినకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా సర్పంచ్ ప్రయత్నిస్తున్నారని, క్రషర్ లీజు ఉన్న సర్వే నెంబర్లలో నిర్మాణాలు చేపట్టకుండా రైతులకు నష్టం కలిగించే విధంగా పొలాల మధ్యలో నిర్మాణం చేపట్టడం వల్ల అక్కడ పంట పొలాలు చెడిపోయి పశుపక్షాదులు పెంచడానికి సైతం ఇబ్బంది ఉంటుందని రైతులు తమ ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా నిర్మాణాన్ని నిలిపివేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి

**టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్**

**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ కు టి జే ఎఫ్ వినతి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద, మీడియం, చిన్న పత్రికలు, చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులుకు జిల్లా కేంద్రాలలో, మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజకవర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్రస్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్ కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్న బోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందుల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామి శెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, ఎస్వీ రెడ్డి, రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గోవిందు, రోసి రెడ్డి,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాధవి, కిరణ్మయి, పెంటి వెంకటేశ్వర్లు, మోహన్, సాయి, గౌరీ శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ బస్సు యాత్రకు పర్మిషన్ కోసం సి.పి. రమేష్ రెడ్డిని కలిసిన నాయకులు.

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** ఈ నెల 17 నుండి 21 వరకు సిపిఐ పార్టీ చేపట్టనున్న బస్సు యాత్రకు అనుమతి కోసం సిపిఐ నాయకులు సైబరాబాద్ సిపి రమేష్ రెడ్డి ఐపీఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ , శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె. చందు యాదవ్ తదితరులు సిపి కి యాత్ర వివరాలను వివరించి అనుమతులు కోరారు.

## పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్




**ఆత్మకూరు(ఎం),ఆగస్టు12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరంకి గాను విద్యార్థిని విద్యార్థులకు నూతన యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా కొండూరు రమేష్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12(క్రైమ్ మిర్రర్):** వలిగొండ మండల కేంద్రంలో బుధవారం మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ కమిటీని ఎలక్షన్ కమిటీ సభ్యులు జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేశ్ , అప్పం అంబరీష , కొంపల్లి విజయ్ కుమార్, తాటి రమేష్ , బల్లెపు కృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బొమ్మగాని వెంకటేష్, అధ్యక్షులుగా కొండూరు రమేష్, ఉపాధ్యక్షులుగా జువ్వగాని సుమన్, ప్రధాన కార్యదర్శిగా అవనగంటి శ్రీరామ్, కోశాధికారిగా బెల్లపు కృష్ణ సామి, సహాయ కార్యదర్శిగా మిర్యాల వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా చిట్టబోయిన తిరుమలేష్, కుటుంబ భరోసా ఇంచార్జ్ కొంపల్లి విజయకుమార్, కార్యవర్గ సభ్యులుగా వేలిమినేటి రమేష్, గుండు ఉదయ్ కుమార్, దంతూరు వెంకటేష్,బద్దం అయ్యప్ప లను మండల కమిటీ సభ్యులందరి ఓటు హక్కుతో నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.